# సీమ వార్త
## తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 గురువారం 26 ఫిబ్రవరి 2026

# కాంట్రాక్టు ఉద్యోగులకు.... అసెంబ్లీలో "సింధూర" తిలకం..!!

20 వేలు జీతం పొంతే... కాంట్రాక్టు ఉద్యోగులకు సర్కారు స్కీమ్స్ అందాలి..!!

.....గత వైసిపి ప్రభుత్వం లో కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని అన్యాయం చేసింది

....కూటమి ప్రభుత్వం లో కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసే అవకాశం ఏమైనా ఉందా?

....కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలను ఏజెన్సీలు సక్రమంగా ఇవ్వడం లేదు

....అసెంబ్లీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై గళం విప్పిన ....ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.



**పుట్టపర్తి డెస్క్ 25 సీమ వార్త**

ప్రభుత్వం ద్వారా రూ.20వేలు లోపు వేతనం పొందుతున్న కాంట్రాక్టు , ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ రాయితీ పథకాలు వర్తించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో మంజూరు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలోని అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ద్వారా ప్రభుత్వ రంగాల్లో నియామకం పొంది - మిగతా3లో

# కదిరి ఉత్సవాలు కమనీయంగా ఉండాలి!

... ఖాద్రి లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కదిరి లో .... జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సమీక్ష.

.... పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, జాయింట్ కలెక్టర్ భరద్వాజ్.









**కదిరి ఫిబ్రవరి 25 సీమ వార్త.**

శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఖాద్రి ఆలయ ప్రాంగణంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లతో కలిసి ఆయన ఏర్పాట్లను సమీక్షించారు. వేసవి దృష్ట్యా భక్తులకు చల్లని తాగునీరు, క్యూ లైన్లలో ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. బ్రహ్మోత్సవాలకు, ముఖ్యంగా రథోత్సవానికి భారీగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ట్రాఫిక్ మళ్లింపుపై ప్రత్యేక ప్లాన్ సిద్ధం చేసినట్లు ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు.ఆలయ పరిసరాల్లో 24/7 పారిశుధ్య పనులు నిర్వహించాలని, అత్యవసర వైద్య సేవలకు వీలుగా మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్ మరియు దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రెడ్డి శేఖర్, ఆలయ ఈఓ మరియు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అధ్యక్షా.. అంగన్వాడీ ఆశలు నెరవేర్చండి..!!

అసెంబ్లీలో మరోసారి వాణి వినిపించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

అద్దె భవనాలు, పాత భవనాల్లో అంగన్వాడీలు ఉన్నాయన్న సునీత

నూతన భవనాలు, అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకోవాలని కోరిన సునీత



**పుట్టపర్తి డిస్క్ ఫిబ్రవరి 25 సీమ వార్త.**

అధ్యక్షా.. అంగన్వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యల్ని.. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని అసెంబ్లీ వేదికగా మరోసారి ఎమ్మెల్యే పరిటాల సునీత తన వాణి వినిపించారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో జీరో అవర్ లో ఆమె మాట్లాడుతూ పిల్లలకు తొలి గురువు అంగన్వాడీ కార్యకర్త అయితే.. తొలి పాఠశాల అంగన్వాడీ కేంద్రం అన్నారు. అలాంటి కొన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేవన్నారు. కొన్నిచోట్ల ఇంకా బాడుగ ఇళ్లలో కేంద్రాలు నడుస్తుండగా.. మరికొన్ని చోట్ల ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వంలో నాడు - నేడు అని చెప్పి కొన్ని అంగన్వాడీ కేంద్రాల పనులు మధ్యలో వదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా టాయిలెట్స్ నిర్మాణాలు, త్రాగునీటి సౌకర్యం పనులు జరుగుతున్నాయన్నారు. చాలా చోట్ల అంగన్వాడీ కేంద్రాలకు కాంపౌండ్ వాల్స్ అడుగుతున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 55 నూతన అంగన్వాడీ భవనాలు మంజూరు చేయాలని.. అసంపూర్తిగా ఉన్న 32అంగన్వాడీ భవనాల పనులను పూర్తి చేయాలని కోరారు. 69 అంగన్వాడి కేంద్రాలకు కొత్త కాంపౌండ్ వాల్స్ మంజూరు చేయాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలోనూ పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు అంగన్వాడీ ఆయాలకు ప్రమోషన్లు ఇచ్చారని.. అలాగే సెల్ ఫోన్లు ఇచ్చి వారి పనితీరు మెరుగుపడేలా చేస్తున్నారన్నారు. కానీ గత కొన్ని రోజులుగా వారు తమ దృష్టికి కొన్ని సమస్యల్ని తీసుకొస్తున్నారని వివరించారు. వారికి వేతనాలు తక్కువగా ఉన్నందున ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా చూడాలన్నారు. ఇంకా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే సునీత కోరారు..

# రూ.116.65 కోట్లతో... పెనుకొండలో అభివృద్ధి

.....పాలనా అనుమతులకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత వినతి



**పెనుకొండ ఫిబ్రవరి 25 సీమ వార్త.**

నియోజక వర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని కేవలం 20 నెలల కాలంలో చేపట్టిన రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత... ఈ ఏడాది కూడా అదే జోరుతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా పెనుకొండలో రూ.116.65 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబునాయుడును కోరారు. ఈ మేరకు ఆయనకు మంత్రి సవిత వినతిపత్రం అందజేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శ్రీసత్యసాయి జిల్లా అభివృద్ధిపై టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి సవితతో సీఎం చంద్రబాబునాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో గత నెలల 20 కాలంలో చేపట్టిన అభివృద్ధితో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపైనా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత... పెనుకొండ నియోజక వర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేశారు. రూ.116.65 - మిగతా3లో

# యజ్ఞంలో జనసేన సభ్యత్వం..!!

.....పండుగ వాతావరణంలో నిర్వహిస్తాం.. జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్.

.... హాజరైన... రాష్ట్ర ఉద్యమి సభ్యత్వ సమన్వయ కర్త పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.



**అనంతపురం ఫిబ్రవరి 25 సీమ వార్త.**

రాష్ట్రవ్యాప్తంగా ఒక యజ్ఞంలో జనసేన పార్టీ సభ్యత్వాల కార్యక్రమాలు ప్రారంభించామని ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసి వరుణ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలోని యాదవ కళ్యాణ మండపంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అధ్యక్షతన అనంతపురము పార్లమెంట్ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన జనసేన ఉద్యమి సభ్యత్వ సమన్వయకర్త పసుపులేటి హరిప్రసాద్, పిఏసి సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలే ప్రచారంగా ప్రజల్లోకి వెళ్దాం అంటూ పిలుపునిచ్చారు. ఔత్సాహికులైన యువకులు మహిళలకు పార్టీ సభ్యత్వం ఇద్దాం అంటూ పార్టీ శ్రేణులకు సూచించారు.రాష్ట్రంలోనే అనంతపురం పార్లమెంటును అగ్రగామిగా నిలుపుదాం అంటూ దిశ నిర్దేశాన్ని ప్రకటించారు. అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తిని అందుకుందాం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా సభ్యత్వ నమోదును జయప్రదం చేద్దాం అంటూ పార్టీ జిల్లా అధ్యక్షులు వరుణ్ - మిగతా3లో

# పేరూరు ప్రాజెక్టు బంగారు గనులపై... బాబుతో సునీత.

....రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రికి పరిటాల సునీత విజ్ఞప్తులు

....జిల్లా నేతల సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

..పలువురు మంత్రులకు కూడా ఎమ్మెల్యే సునీత వినతులు

....సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, మంత్రులు







పుట్టపర్తి డెస్క్ ఫిబ్రవరి 25 సీమ వార్త.

రాప్తాడు నియోజకవర్గంలోని కీలకమైన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు పలువురు మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత వినతి పత్రాలు అందజేశారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించిన సమీక్షా సమావేశం నిర్వహించగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ప్రత్యేకంగా కొన్ని అంశాలు తీసుకెళ్లారు. ఇందులో ప్రధానంగా జీడిపల్లి-పేరూరు పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ కోసం భూములిచ్చిన రైతులకు నేటి ధరల ప్రకారం పరిహారం, రాక్రీట్ సంస్థ చేసిన అక్రమాలు, హంద్రీనీవా ప్రాజెక్టు ఫేస్-2, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 1లక్ష 3వేల 362ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ డీపీఆర్ కు నిధులు, రేమాండ్స్ పరిశ్రమ ఏర్పాటు వేగవంతం చేయడం వంటివి ఉన్నాయి. చెన్నేకొత్తపల్లి మండలంలో 4వేల ఎకరాల బీడు భూములలో హార్టికల్చర్ హబ్ లేక సోలార్ హబ్ ఏర్పాటు, గోరు చిక్కుడు పరిశ్రమ కోసం నిర్మించిన భవనాల్లో ఇతర పరిశ్రమలు ఏర్పాటు, రామగిరి బంగారు గనులను మళ్లీ ప్రారంభించడం వంటి వాటిపై విన్నవించారు. వీటితో పాటు నడిమివంకకు రక్షణ గోడ, ఆత్మకూరు, అనంతపురం రూరల్ తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలు, పంపనూరు, పండమేరు దేవాలయాల వద్ద పార్కులు, కనీస సౌకర్యాలకు నిధులు కేటాయించాలన్న అంశాలు ఉన్నాయి.

**మంత్రులకు కూడా పలు అంశాలపై విజ్ఞప్తులు**

బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత పలువురు మంత్రులను కలిసి నియోజకవర్గంలో సమస్యలు, అభివృద్ధిపై వినతి పత్రాలు అందజేశారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను కలిసి త్మకూరు, అనంతపురం రూరల్ తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలకు రూ.2.80 కోట్లు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హోం మంత్రి వంగలపూడి అనితను కలిసి
రామగిరిలో ఎస్ఐ, 12 స్టాఫ్ క్వార్టర్స్ అసంపూర్తిగా ఉన్నాయని తక్షణమే మరమ్మతులు అవసరమైన 3కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణిని కలిసి నియోజకవర్గంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు శిథిలావస్థలో ఉన్నాయి.. మరికొన్ని నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. పిల్లలు, సిబ్బంది అవసరాలు, సౌకర్యాల దృష్ట్యా వీటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. మరోవైపు పశు సంవర్ధకశాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కలిసి అనేక వెటర్నరీ డిస్పెన్సరీలు, గ్రామీణ పశువుల యూనిట్లు, పశు పశువైద్య ఆసుపత్రులు శిథిలావస్థలో ఉన్నాయని వివరించారు. వాటి వివరాలు అందజేసి.. అక్కడ కొత్త భవనాలు నిర్మించి.. తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి నసనకోట ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.50 లక్షలు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో 30 గ్రామాలలో భజన మందిరాలు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని కోరారు. ఎమ్మెల్యే సునీత వినతులపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. అన్నింటినీ పరిశీలించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు...

# విజయవాడలో దద్దరిల్లిన ఉపాధ్యాయుల మహా ధర్నా....

- ఉద్యోగి సంక్షేమం విస్మరించారు.... హామీలు ఇచ్చారు... అమలు మరిచారు....!!!

- 12వ పిఆర్సి కమిషను నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించండి విజయవాడ ధర్నాలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎస్టియు.......






**నంబులపూలకుంట: ఫిబ్రవరి 25 (సీమవార్త):**ప్రభుత్వం ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఎస్టియు ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల మమేకముతో మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.12వ పిఆర్సి కమిషన్నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కు ఇచ్చిన మేనిఫెస్టో హామీల అమలు కోసం చలో విజయవాడ, మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామంజులు యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు అంటూ వారి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని హామీలు ప్రకటించి అందలమెక్కిన తర్వాత విస్మరించడం పరిపాటిగా మారిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12వ పిఆర్సీ కమిషన్ నియమించి మెరుగైన పిఆర్సి ఇస్తామని, 30% మధ్యంతర భృతి ప్రకటిస్తామని, ఆర్థిక బకాయిలను విడతల వారీగా ఉద్యోగులకు చెల్లిస్తామని, సిపిఎస్ జిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని, కేంద్ర ప్రభుత్వం మెమో 57 ను రాష్ట్రంలో అమలు చేస్తామని, , కాలానుగుణంగా కరువు బత్యం ప్రకటిస్తామని హామీ ఇచ్చి నేడు నెరవేర్చకుండా మౌనం వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని విజయవాడ ధర్నా చౌక్ నందు వేలాది మంది ఉపాధ్యాయులతో ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. హామీల అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఐక్య ఉద్యమంగా మలిచి ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు రాష్ట్ర కౌన్సిలర్ రామ్మోహన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి జయకృష్ణ,, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్వీఎన్ ప్రసాద్,జిల్లా మైనార్టీ కన్వీనర్ ఖలీల్ అహ్మద్, జిల్లా నాయకులు ముద్దు కృష్ణ,రాము మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో అన్న ప్రసాదం
# పంపి ణీ చేసిన దాతలకు ఘన సన్మానం..

- శ్రీ దుర్గాదేవి అమ్మవారి పసుపు, కుంకుమ, తీర్థ ప్రసాదాలు అందజేత

- ఆలయ చైర్మన్ రమా నందన్

- ఎమ్మెల్యే బాలకృష్ణ సౌజ న్యంతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తాం



**లేపాక్షి ఫిబ్రవరి సీమ వార్త :** మహా శివరాత్రి పండుగ వేడుకలలో భాగంగా శివ పార్వతుల బ్రహ్మర థోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు, యాత్రికులు, పర్యా టకులకు ప్రత్యేక దాతృత్వం చాటుకు అన్న ప్రసాదం, మజ్జి గ, మంచినీళ్లు తదితర వసతుల్ని ఏర్పాటు చేసిన దాతలకు బుధవారం ఆలయ చైర్మన్ రమా నందన్ ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. అనంతరం వినాయక సేవా సమితి బృందం ముదిరెడ్డిపల్లి జగదీష్ వారి మిత్రమండలి, బ్రాహ్మణ సంఘం వీర భద్ర స్వామి అన్న దాన భవనము వడ్డీ దుర్గప్పవారి కుటుం బం, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప, మల్లన్న, ఆనంద కుమార్, మాజీ ఎంపీపీ ఆర్ జే హెచ్ హరీష్ గుప్తా కుటుం బం, మాజీ సర్పంచ్ చలపతి కుటుంబం, అంగిడి ఆంజ నేయులు, రమేష్ బృందం, మండల కన్వీనర్ వైయస్సా ర్సీపి నిసార్ వారి బృందం, ఈడిగ గౌడ సంఘం గోపీచంద్, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ మెడికల్ మల్లన్న వెంకటేష్, దేనికొత్తపల్లి అడ్వకేట్ వెంకటేష్ తదిత రులని ఆలయంలోని ఆశీర్వాద మండ పంలో సన్మానించి.. దుర్గావీరభద్ర స్వా ముల తీర్థ ప్రసాదా లను అందజేశారు. దాతలకు, ఉత్స వాలకి జ్ఞాపికగా మెమెంటోలను అంద జేశారు. ఈ సందర్భం గా కొంతమంది అన్నదానం చేసిన దాతలు కొన్ని అన్న వార్య కారణాలవల్ల పాల్గొనలేదు. అనం తరం లేపాక్షి వినా యక సేవాసమితి సంఘం వారు ఆలయ చైర్మన్ రమా నందన్ ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్సింహ మూర్తిని ఘనంగా సన్మానించారు. ప్రతి ఏటా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో మరింత ఉన్నతంగా ఉత్స వాలను నిర్వహించే తట్టు ఏర్పాటు చేసుకుంటామని చైర్మన్ రమానందన్ తెలిపారు. శివరాత్రి కి నిర్వహించే ప్రతి బ్రహ్మ రథోత్సవానికి వచ్చే భక్తులకు తమ వంతు సహాయ సహకారాలుగా మరింత పెద్ద ఎత్తున అన్న ప్రసాదం పంపిణీ చేసే విధంగా చూస్తామని దాతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## మాజీ వీఆర్వో దశదిన కార్యక్రమంలో గుట్ట బాబు

టి సుండుపల్లె ఫిబ్రవరి 25 సీమ వార్త



మండల పరిధిలోని పొలిమేరపల్లి కు చెందిన శివరాజు తండ్రి చోళరాజు సుబ్బరామరాజు చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు గుట్ట బాబు ఈ కార్యక్రమంలో చోళ రాజు రవీంద్ర రాజు,వెంకటరామరాజు సుబ్బరామరాజు, చంద్రశేఖర్ రాజు రాఘవ రాజు, వెంకటరాజు, చిన్న వెంకటరాజు నాగరాజు,కోటికే సుబ్బరామప్ప నాయుడు,, టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట కమిటీ సభ్యులు గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, వీరబల్లి రాజా,రఘురామరాజు శంకర్రాజు,, నారాయణరాజు నిమ్మకాయల సిద్ధమనాయుడు మెరుగు సుదర్శన్ నాయుడు గురిగింజకుంట శ్రీరాములు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా వేదిక.

.... 19వ విడత ఉపాధి హామీ పనుల తీరుపై ఓపెన్ ఫోరం.



**గోరంట్ల ఫిబ్రవరి 25 సీమ వార్త.:** గోరంట్ల మండల వ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై నిర్వహించిన 19వ విడత సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం కార్యక్రమాలు గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో కమలా బాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 12 నుంచి ఈ ఏడాది జనవరి 31 వరకు మండల వ్యాప్తంగా నిర్వహించిన సామాజిక తనిఖీ నివేదికలను వివరిస్తారన్నారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో ఏప్రిల్ 1 2024 నుంచి మార్చి 31, 2025 వరకు జరిగిన వివిధ పథకాల పనులపై గత ఏడాది డిసెంబర్ 18 నుంచి ఈయడాది జనవరి 31 వరకు 19వ విడత సామాజిక తనిఖీ లు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ తనిఖీల్లో గుర్తించిన అంశాలపై ఈనెల 26 గురువారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు మండల అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

## మార్చి 31లోపు 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు ఆహ్వానం



**అమరాపురం ఫిబ్రవరి 25 సీమవార్త :** అమరాపురం ఆదర్శపాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశం కోసం మార్చి 31లోపు దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె .ప్రియాంక,వైస్ ప్రిన్సిపాల్ హనుమన్న లుతెలిపారు. అదేవిధంగా ఏప్రిల్ 12వ తేదీన ప్రవేశ పరీక్షను అమరాపురం ఆదర్శ పాఠశాల యందు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు/ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందన్నారు. ఏప్రిల్ 27న మెరిట్ జాబితా విడుదల, ఏప్రిల్ 30వ తేదీన విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2025బి26 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి చదువుతూ ప్రమోషన్ పొందిన విద్యార్థులు అర్హులని, ఓసి ,బీసీలకు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీలకు 125 రూపాయలు పరీక్ష రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 23 నుండి 31వ తేదీ వరకు నెట్ బ్యాంకింగ్ ద్వారా గాని క్రెడిట్ డెబిట్ కార్డు ద్వారా గాని పరీక్షలు చెల్లించవచ్చని, వారికి కేటాయించిన జర్నల్ నెంబర్ ఆధారంగా https://apms.apcfss.in లేదా www.cse.ap.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఆదర్శ పాఠశాలలు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఆంగ్లమాధ్యమంలో బోధన అందించడంతోపాటు ప్రభుత్వం ఆదునాతన సౌకర్యాలతో, మధ్యాహ్నభోజనం సౌకర్యం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు,యూనిఫాం, అందించి విద్యను ప్రోత్సహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.పూర్తి వివరాల కోసం అదర్శ పాఠశాల కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

## కొల్లాపూర్ అమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి ఉమాదేవి





**మడకశిర ఫిబ్రవరి 25 సీమ వార్త:** నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం జమ్ముల బండ గ్రామంలో బుధవారం జరిగిన కొల్లాపూర్ అమ్మ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి గారి ఇంటిలో విందుకు హాజరైన టిడిపి జిల్లా అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఎమ్మెస్ ఉమాదేవి గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి గ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ జిల్లా లీగల్ సెల్ రాధాకృష్ణ,మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, కన్వీనర్లు లక్ష్మీనరసప్ప, ఈరన్న, తిప్పే స్వామి, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కుమారస్వామి, నరేష్ కన్నా, మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనాథ్, ఉగ్రే గౌడ, ఇన్చార్జులు ప్రధాన కార్యదర్శులు కౌన్సిలర్లు సీనియర్ నాయకులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తగిలి టిప్పర్‌లో మంటలు అప్రమత్తతతో తప్పిన ప్రమాదం



**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 25 (సీమవార్త):** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం సమీపంలోని అహుడ లేఔట్స్ వద్ద పనిచేస్తున్న ఒక టిప్పర్ లోకి సిమెంట్ ఖాళీ సంచులను లోడ్ చేసుకొని గొల్లపల్లి బ్రిడ్జి వద్ద వంకలోకి అన్‌లోడ్ చేస్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. టిప్పర్ లిఫ్ట్ ఎత్తిన సమయంలో పైభాగంలో ఉన్న కరెంట్ మెయిన్ లైన్‌కు వాహనం తగిలి షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దీంతో ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే వాహనం నుంచి కిందకు దూకి ప్రాణాపాయం నుండి తప్పించుకున్నాడు. టిప్పర్ వెనుక భాగంలోని టైర్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ఆ లైన్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అనంతరం ఫైర్ ఇంజన్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని నీటితో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

## ఎస్.సి. నిరుద్యోగ యువతకు హెవీ డ్రైవింగ్ శిక్షణ సర్టిఫికెట్లు.

....పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్.



**పుట్టపర్తి ఫిబ్రవరి 25 సీమ వార్త.:** జిల్లా కలెక్టరేట్ లోఎస్.సి. కార్పొరేషన్ మరియు ఏపీఎస్ ఆర్టీసీ హిందూపురం డిపో సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు బుధవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఎస్.సి. కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో జిల్లాలోని 10 మంది నిరుద్యోగ యువతకు హిందూపురం ఆర్టీసీ డిపోలో హెవీ మోటార్ వాహనాల డ్రైవింగ్ లో ప్రత్యేక శిక్షణ కల్పించారు. ఈ శిక్షణ కోసం ప్రభుత్వం ఒక్కో అభ్యర్థికి రూ. 20,000/- చొప్పున ఇచి , వారికి నైపుణ్యంతో కూడిన ఉపాధి అవకాశాన్ని కల్పించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. శిక్షణ పూర్తి చేసుకున్న 10 మందికి ఈ రోజు కలెక్టరేట్‌లో సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి. కార్పొరేషన్ ఈడీ యం.కుముద, ఆర్టీసీ అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాజీ వీఆర్వో దశదిన కార్యక్రమంలో గుట్ట బాబు



**టి సుండుపల్లె ఫిబ్రవరి 25 సీమ వార్త:** మండల పరిధిలోని పొలిమేరపల్లి కు చెందిన శివరాజు తండ్రి చోళరాజు సుబ్బరామరాజు చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు గుట్ట బాబు ఈ కార్యక్రమంలో చోళ రాజు రవీంద్ర రాజు,వెంకటరామరాజు సుబ్బరామరాజు, చంద్రశేఖర్ రాజు రాఘవ రాజు, వెంకటరాజు, చిన్న వెంకటరాజు నాగరాజు,కోటికే సుబ్బరామప్ప నాయుడు,, టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట కమిటీ సభ్యులు గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, వీరబల్లి రాజా,రఘురామరాజు శంకర్రాజు,, నారాయణరాజు నిమ్మకాయల సిద్ధమనాయుడు మెరుగు సుదర్శన్ నాయుడు గురిగింజకుంట శ్రీరాములు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలలో పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సతీమణి ఎమ్మెస్ ఉమా దేవి



**మడకశిర ఫిబ్రవరి 25 సీమ వార్త:** పట్టణం లో బుధవారం బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర కుంచిటి గ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ , ఎస్టీ కమిషన్ కమిషన్ మెంబర్ వెంకటప్ప , నాయకులు పాల్గొన్నారు. మడకశిర నియోజకవర్గంలో 28 తాండాలలో ఉన్న బంజారా లందరూ కలిసి అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ సంతోష్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జిలో కౌన్సిలర్లు కూటమి నాయకులు సేవాలాల్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## నేడే పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం.

– మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య.



**ధర్మవరం ఫిబ్రవరి 25, సీమ వార్త ;** ధర్మవరం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఫిబ్రవరి 26వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సాధారణ సమావేశమును కౌన్సిల్ హాలు నందు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సమావేశానికి కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు, సంబంధిత అధికారులు హాజరుకావాలని తెలిపారు. అజెండాలోని అన్ని అంశాలపై చర్చించిన తర్వాత కౌన్సిల్ ద్వారా ఆమోదం తెలపబడుతుందని తెలిపారు. అంతేకాకుండా ఎండాకాలంలో నీటి కొరత లేకుండా చేపట్టాల్సిన చర్యలు, పట్టణములోని వివిధ సమస్యలపై కూడా చర్చించబడునని వారు తెలిపారు.కౌన్సిల్ మెంబర్స్ అందరూ సకాలంలో హాజరుకావాలని వారి విజ్ఞప్తి చేశారు.

## నేటి నుండి జనసేన సభ్యత్వ నమోదుకు సిద్ధంకండి

– రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద కృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ డాక్టర్ దనుంజయ





**అమరాపురం పిబ్రవరి 25 సీమవార్త:** రాష్ట్రంలో నేటి నుంచి మార్చి 10వతేది వరకు జనసేనాని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన నాయకుడు ఆనంద్ కృష్ణ, అమరాపురం సింగల్ విండో అధ్యక్షుడు జనసేన నాయకుడు డాక్టర్ ధనుంజయ, మండల జనసేన ప్రధాన కార్యదర్శి శివరం శివకుమార్ తదితరులు తెలిపారు.సేనసిద్ధం కండి, జనసైనికునిభద్రత-జనసేన బాద్యత అనే నినాదంతో జనసేనపార్టీ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా జనసైనికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత మరియు సేవా గుర్తింపు కార్యక్రమంలో భాగంగా ఉద్యమి, సాధక్ ,ప్రదాత గా సభ్యత్వ నమోదును నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు సతీమణి ఎం.ఎస్.ఉమాదేవి



**మడకశిర ఫిబ్రవరి 25 సీమ వార్త:** మండల పరిధిలోని బుల్ల సముద్రం గ్రామంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఎమ్మెస్ ఉమాదేవి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , రాష్ట్ర కుంచిటి గ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జిల్లా లీగల్ సెల్ రాధాకృష్ణ పాల్గొన్నారు. ఏప్రిల్ 14, 1891న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో రామ్‌జీ మాలోజీ సక్పాల్ భీమాబాయ్ దంపతులకు 14వ ఆఖరి సంతానంగా జన్మించారు.

**బాల్యం విద్య:** చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొన్నారు. కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డాక్టరేట్ పట్టాలు పొందారు.

**సామాజిక పోరాటం:** అంటరానితనం నిర్మూలన, దళితుల హక్కుల కోసం 'బహిష్కృత హితకారిణి సభ' స్థాపించారు. మహద్ సత్యాగ్రహం వంటి ఉద్యమాలు నిర్వహించారు.
రాజ్యాంగ నిర్మాణం: భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా వ్యవహరించి, ఆధునిక భారత రాజ్యాంగాన్ని రూపొందించారు.

**రాజకీయ జీవితం:** స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు.
ఆయన సేవలకు గాను 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం లి'భారత రత్న'లితో సత్కరించింది.

అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, సమాజంలోని అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఒక మహోన్నత వ్యక్తి. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, కన్వీనర్లు నాగరాజు, నాగరాజు, గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప, క్లస్టర్ ఇన్చార్జులు రంగే గౌడ్,జైపాల్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు పై అవగాహన కార్యక్రమం.. స్పందన హాస్పిటల్

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 25 (సీమవార్త):**





పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు, సాయి నగర్ లో గల స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో (సాయిబాబా గుడి వద్ద) మార్చి 1వ తేదీ ఉదయం 10 గంటలకు గుండెపోటు పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్. బషీర్ ,డాక్టర్. సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో రాష్ట్రవ్యాప్తంగా వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటుతో ఎంతోమంది మృతి చెందుతున్నారని, అలాంటప్పుడు గుండెపోటుపై ప్రజలకు కొంతవరకు ఆయన మా ప్రయత్నం అవగాహన సదస్సులో చేస్తున్నామని తెలిపారు. తల్లి గర్భములో ప్రాణిపుట్టుగా గుర్తించబడి, తదుపరి మనమే దానికి హాని చేసే గుండెపోటును తెచ్చుకుంటున్నామా? అని ప్రశ్నించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గుండెపోటులో మన బాధ్యత ఎంత?, ప్రాథమిక చికిత్స ఏమిటి?, స్త్రీ పురుషులలో గుండెపోటు లక్షణాలు భిన్నంగా ఉంటాయా?, గుండెపోటును గుర్తించడం ఎలా?, గుండెపోటుని ఎలా నివారించవచ్చు?, గుండెపోటు రాకుండా ముందుగానే చికిత్సలు ఏవైనా ఉన్నాయా?, గతంలో గుండెపోటు వచ్చిన వారు ఇప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. 30 సంవత్సరాలు అనుభవము గల వైద్యులచే ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం ఉపన్యాస వేదిక కాదు అని సందేహాల నివృత్తి అవగాహన జాగ్రత్తగా కార్యక్రమం మాత్రమేనని వారు స్పష్టం చేశారు. నిరంతర సామాజిక బాధ్యతతో భాగంగా స్పందన హాస్పిటల్ ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని తెలిపారు.

# ఘనంగా అవతార్ మెహర్ బాబా 132వ జన్మదిన మహోత్సవ వేడుకలు






**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 25 (సీమవార్త):** పట్టణంలోని గిర్రాజు కాలనీ (పెనుజూరు కాలనీ), అన్నపూర్ణేశ్వరి గుడి ఎదురుగా గల అవతార్ మెహర్ బాబా సెంటర్ లో అవతార్ మెహర్ బాబా 132వ జన్మదిన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ధర్మవరం అవతార్ మెహర్ బాబా సెంటర్ కార్యదర్శి పెనుజూరు రమేష్, సుజాత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జన్మదినం వేడుకల్లో తొలుత మెహర్ నామద్దూన్, తదుపరి అవతార్ బాబా సప్త వర్ణ పతాకమును ఎగురవేశారు. తదుపరి మెహర్ బాబా అవతరించిన మధుర క్షణాలను మెహర్ బాబా ప్రేమిక సహవాస ద్వారా అందరికీ వివరించడం జరిగిందని తెలిపారు. తదుపరి అవతార్ మెహర్ బాబా జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారని తెలిపారు. మ్యూజికల్స్ చైర్స్ తోపాటు వివిధ ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు విద్యాసామాగ్రి పరికరాలను అందిస్తూ మిఠాయిలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళల చే భజనలు, కోలాటం, క్విజ్, పెద్దలచే నిత్య కోలాటం, సంకీర్తన ప్రవచనములు తదితర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రతి ఆదివారం ఉచిత వైద్య శిబిరం తో పాటు ప్రేమిక సహవాస కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. అనంతరం వచ్చిన ప్రేమికులకు భోజన పంపిణీ కూడా నిర్వహించామని తెలిపారు. జన్మదిన వేడుకల్లో వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అధికార, అనధికార, వ్యాపారస్తులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

## కార్యకర్తలకే పెద్దపీట వేస్తా.. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 25 (సీమవార్త);**




రాష్ట్రంలో 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీలో కార్యకర్తలకే పెద్దపీట వేస్తాము అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆధ్వర్యంలో వార్డు, పంచాయితీ, పరిశీలకులు, పట్టణ, మండల కన్వీనర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకుడు నార్పల సత్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం కేతిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలని, రాబోయే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తప్పకుండా కార్యకర్తలకు న్యాయం చేస్తామని వారు భరోసా కల్పించారు. నియోజకవర్గంలో ఇప్పటికే 15,066 మందికి వివిధ పదవులను కట్టబెట్టడం జరిగిందన్నారు. ఇంతటి కార్యవర్గం రాష్ట్రంలోనే పరబ్రహ్మంగా ధర్మారం నుంచి ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం విషయంలో ప్రజలకు నూటికి నూరు శాతం న్యాయం జరిగిందని తెలిపారు. కానీ నేడు చంద్రబాబు ప్రభుత్వంలో తెలుగుతమ్ములకు మాత్రమే లబ్ధి కలుగుతోందని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా తన వెన్నంటి ఉండి ఓడిన గెలిచిన ప్రోత్సాహాన్ని ఇచ్చిన ప్రజలు కార్యకర్తలకు తాను రుణపడి ఉంటానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి జెండాను ఎగురువేస్తామని తెలిపారు. పార్టీ నుంచి విడిపోయిన వెన్నుపోటు దారులను వారిని మరల తీసుకోవడం జరగదని వారు తెలిపారు.

## పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన ఎస్ఐ హుస్సేన్



**టి సుండుపల్లె ఫిబ్రవరి 25 సీమ వార్త:** మండల పరిధిలోని తిమ్మసముద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 21 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ రావూరి శేఖర్ మరియు ఎస్సై ఎస్.ఎం.డి హుస్సేన్ చేతుల మీదుగా విద్యార్థులకు సామగ్రి అందజేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని ఎంపీపీ ఎస్ మోడల్ ప్రైమరీ స్కూల్, రాయవరం పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడు నంద్యాల వెంకట సిద్దయ్య మరియు ఆయన సతీమణి నాగేశ్వరి నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల వెంకట సిద్దయ్య మాట్లాడుతూ, "మానవసేవే మాధవసేవ" అనే భావనతో గత 15 సంవత్సరాలుగా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.1,50,000 అందజేస్తూ వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శుభ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి

– నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి



**మడకశిర ఫిబ్రవరి 25 సీమ వార్త :**మండల పరిధిలోని గౌడనహళ్లి గ్రామంలో జరిగిన శుభ కార్యక్రమంలో వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నీలకంఠాపురం జే తిప్పేస్వామి పాల్గొన్నారు. బుధవారం గౌడనహళ్లిలోని మాజీ ఒక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ, మడకశిర పట్టణ కార్యదర్శి నరసింహ, హరేసముద్రం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, గౌడనాహళ్లి సోషల్ మీడియా నాయకులు రఘువీర్, వైస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కోసం అభివృద్ధి చేయడములో కూటమి ముందుంటుంది

**- త్రాగు నీరు శాశ్వత పరిష్కారం కోసం భారీ నిధులు విడుదల చేసిన మంత్రి సవితమ్మ.....**

**- గంగాపూజ చేసి పీ రొప్పాలా ప్రజలకు అంకితం చేసిన కన్వీనర్ నరహరి మరియు స్థానిక కూటమి నేతలు...**

**- మంత్రి సవితమ్మ కు హర్షం వ్యక్తం చేసిన రొప్పాలా గ్రామస్థులు...**

**రొద్దం ఫిబ్రవరి 25(సీమవార్త):** ప్రజల యొక్క అవసరాలు బట్టి ఆ యా గ్రామాలును అభివృద్ధి చేయడములో కూటమి ప్రభుత్వం ముందుంటుంది అని మండల కన్వీనర్ యమ్. నరహరి తెలిపారు. ఈ సందర్భంగా మండలములోని పెద్దమంతురు రొప్పాలా గ్రామములో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది అని ఈ సమస్యను శాశ్వత పరిష్కారం చేయాలని మంత్రి సవితమ్మ దృష్టి కి నరహరి తీసుకెళ్లి వివరించగా మంత్రి స్పందించి ఈ సమస్యను గ్రామస్థులు మరియు పత్రికల ధ్వారా కూడా నా దృష్టికి వచ్చింది అని వెంటనే ఎంత నిధులు కావాలో మంజూరు చేస్తానని హామీ ఇవ్వడము తో శాశ్వత పరిష్కారం కు శ్రీకారం చుట్టామని కన్వీనర్ నరహరి తెలిపారు. అందులో భాగంగా పెద్దమంతురు సమీపములో ఉన్న పెన్నాన పరివాహక ప్రాంతములో బోర్ వేయడముతో



దాధాపుగా మూడు ఇంచీలకు నీరు పడటంతో గ్రామస్థులుయొక్క సంతోషం కు అవధులు లేకుండపోయింది అని నరహరి తెలిపారు. అలాగే అక్కడనుండి రెండూ కిలోమీటర్ల పైపు లైన్ చేసి రొప్పాలకు నీరు అందజేశారు. అదేవిధంగా బుధవారం గంగాపూజ చేసి గ్రామానికి అంకితం చేసినట్లు నరహరి తెలియజేసారు. అలాగే పెద్దమంతురు గ్రామానికి రెండు కోట్ల తో ప్రభుత్వ హాస్పటల్, మరియు 30లక్షలు రూపాయలతో ఓవర్ హెడ్ ట్యాంక్ అలాగే బీసీ కాలానీలో సీసీరోడ్లు, ఇలా ఎన్నో అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వము చెసింది అని అలాగే ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేయాలని ప్రభుత్వానికి మంత్రి సవితమ్మ ప్రత్తిపాదనలు పంపింది అని నరహరి వివరించారు ఈ కార్యక్రమం లో స్థానిక కూటమి నాయకులు, పంచాయితీ కార్యదర్శి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల ప్రవేశ పరీక్షలను వాయిదా వేయాలి - బహుజన్ సమాజ్ పార్టీ

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 25 (సీమవార్త):** ధర్మవరం పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ మరియు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సామాజిక సంక్షేమ శాఖపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాలు బి ఆర్ ఎ జి సి ఈ టీ -2026) ప్రవేశ పరీక్షను మార్చి 1, 2026న నిర్వహించడం పేద, వెనుకబడిన ఎస్సీ విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్రమైన దెబ్బగా పేర్కొన్నారు. సిలబస్ పూర్తికాకముందే, కేవలం 1015 రోజుల వ్యవధిలో పరీక్ష నిర్వహించడం విద్యార్థులపై అనవసర ఒత్తిడి సృష్టించడమేనని విమర్శించారు. ఇదే సమయంలో ఇతర గురుకుల శాఖలు అయిన మహాత్మా జ్యోతిబా ఫూలే ,బీసీ గురుకులాలు, ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాలు మరియు ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలు ఏప్రిల్ నెలలో పరీక్షలు నిర్వహిస్తుండగా, అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు మాత్రం మార్చి 1న పరీక్ష నిర్వహించడం స్పష్టమైన అసమానతగా పేర్కొన్నారు. మార్చి 15 నుండి ఏప్రిల్ 6 వరకు జరుగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల మధ్య విద్యార్థులను ఇరుక్కుపోయేలా చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ధర్మవరం బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకె వినయ్ కుమార్ మాట్లాడుతూ, "సామాజిక న్యాయం పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, అంబేద్కర్ పేరుతో నడిచే గురుకులాల విద్యార్థులపైనే అన్యాయం చేయడం బాధాకరం బి ఆర్ ఎ జి సి ఈ-2026 ప్రవేశ పరీక్షను తక్షణమే ఏప్రిల్ నెలకు మార్చాలి. కనీసం 4560 రోజుల సన్నద్ధత సమయం ఇవ్వాలి. పేద, వెనుకబడిన విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడకూడదు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం మార్చుకోకపోతే బహుజన్ సమాజ్ పార్టీ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపడతాం" అని హెచ్చరించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు సామాజిక సమానత్వం, విద్యా హక్కుల పరిరక్షణ అని గుర్తుచేస్తూ, ఆయన పేరుతో నడిచే విద్యాసంస్థల ప్రవేశ పరీక్షలను ఇలాగే తొందరపాటుగా నిర్వహించడం ఆయన సిద్ధాంతాలకు విరుద్ధమని



తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాదిగ రక్షణ పోరాట సమితి అధ్యక్షులు కేసుగాల వెంకటేశు, ఎస్సీ జనసంఘం రాష్ట్ర ఇన్‌చార్జ్ రాంప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్లాయప్ప, డివిజన్ ఇన్‌చార్జ్ సంఘాల శీను, అలాగే బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు నారాయణస్వామి మరియు సురేష్ పాల్గొన్నారు.

# ప్రయాణంలో... హెల్మెట్టే ప్రాణ రక్షణ.

**------హెల్మెట్, సీటుబెల్ట్ తోనే ప్రయాణం సురక్షితం**

**------రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి..**

**------55 మంది హెల్మెట్లు లేని , ద్విచక్ర వాహనాల దారులకు హెల్మెట్లు కొనుగోలు చేయించిన సీఐ బోయ శేఖర్**

**గోరంట్ల, గోరంట్ల ఫిబ్రవరి 25 సీమ వార్త:** జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆ దేశాల మేరకు, డీఎస్పీ నర్సింగప్ప సూచనల మేరకు బుధవారం సీఐ బోయ శేఖర్ బెంగళూరు- హైదరాబాద్ జాతీయ రహదారిలోని పాలసముద్రం క్రాస్ వద్ద రోడ్డుపై ప్రత్యేక వాహన తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా రోడ్డు భద్రతపై



ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ సందర్భంగా సీఐ బోయ శేఖర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు,కార్లు నడిపే వాహనదారులకు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. నిర్లక్ష్యంగా వాహనం నడిపితే జరిగే ప్రమాదాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ఎంత కీలకమైన పాత్ర పోషిస్తుందో స్పష్టంగా తెలియజేశారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు హెల్మెట్లు లేని 55 మందికి తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,హెల్మెట్లు కొనుగోలు చేయించారు, తప్పకుండా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని వాహన దారులతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రాణ రక్షణకే హెల్మెట్ ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు రామచంద్రయ్య, నిర్మల,హిందూపురం ఏ ఎం వి ఐ బాగ్యశ్రీ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సునీత చేత...క్రికెట్ బ్యాట్.

**....శాసనసభ్యుల క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత**

**.....క్రికెట్, త్రోబాల్, టెన్నికాయిట్ ఆడిన ఎమ్మెల్యే సునీత**

**పుట్టపర్తి డెస్క్ ఫిబ్రవరి 25 సీమ వార్త:** నిత్యం రాజకీయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా క్షేత్రంలో బిజీగా ఉండే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సరదాగా కాసేపు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన శాసన సభ్యుల క్రీడా పోటీల్లో ఆమె ఉత్సాహంగా పాల్గొన్నారు. పల్లా శ్రీనివాస్- సత్యకుమార్ యాదవ్ టీమ్స్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరగ్గా మంత్రి సత్య కుమార్ టీంలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఓపెనర్లుగా మంత్రి సవిత, ఎమ్మెల్యే సునీత దిగారు. క్రికెట్ బ్యాట్ పట్టుకుని ఉత్సాహంగా ఆడుతూ సందడి చేశారు. త్రో బాల్ పోటీలు పరిటాల సునీత వర్సెస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ





మంత్రి గుమ్మడి సంధ్యారాణి టీమ్ ల మధ్య జరిగాయి. ఈ పోటీల్లో ఎమ్మెల్యే సునీత టీం గెలుపొందింది. టెన్నికాయిట్ పోటీలు ఎమ్మెల్యేలు సునీత, సింధూర మధ్య జరిగాయి. ఈ పోటీలో సింధూర గెలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజాప్రతినిధులంతా ఒకచోట ఇలా క్రీడా పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది అందరి మధ్య ఒక స్నేహపూర్వకమైన వాతావరణం ఉండటానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు....

## ఉద్యమంలా జనసేన ఉద్యమి కార్యక్రమం.

**- పాల్గొన్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.**

**ధర్మవరం ఫిబ్రవరి 25, సీమ వార్త:** రాష్ట్రవ్యాప్తంగా జనసేన ఉద్యమి కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తిలో ఏర్పాటు చేసిన సమావేశంలో హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త, ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ తో కలిసి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం






మధుసూదన రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి. వరుణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన సభ్యత్వాల కంటే ఈసారి వేలాది సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పత్తి చంద్రశేఖర్, కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ భైరవ ప్రసాద్, రాప్తాడు నియోజకవర్గ ఇన్చార్జ్ పవన్, తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త

**మడకశిర ఫిబ్రవరి 25 సీమ వార్త :**మండల పరిధిలోని బుళ్ళ సముద్రం గ్రామంలో ఆదివారం నూతనంగా ప్రారంభించిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈరాలక్కప్ప పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన వై ఎస్ ఆర్ సి పి



సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ మనమందరం అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ, తాలూకా యువజన విభాగ అధ్యక్షులు శేషాద్రి, పంచాయతీ సర్పంచ్లు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పంచాయతీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**టి సుండుపల్లి, ఫిబ్రవరి 25 సీమ వార్త:** ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై సమగ్ర అవగాహన అవసరమని జీకే రాచపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ మేనేజర్ పేర్కొన్నారు.బుధవారం సుండుపల్లి మండలం జీకే



రాచపల్లి గ్రామంలో స్థానిక ప్రజల కోసం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల్లో ఆర్థిక జ్ఞానం పెంపొందించేందుకు బ్యాంకు తరపున తరచూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకింగ్ సేవలు, పొదుపు అలవాట్ల ప్రాముఖ్యత, డిజిటల్ లావాదేవీల విధానం, బీమా పథకాలు, పెన్షన్ పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన పి ఎం ఎస్ బి వై సుకన్య సమృద్ధి యోజన ఎస్ ఎస్ వై వంటి పథకాల ప్రయోజనాలను వివరించి, ప్రతి ఖాతాకు నామినీ నమోదు తప్పనిసరి చేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని, బ్యాంకు ఖాతా వివరాలను గోప్యంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. చిన్న మొత్తమైనా క్రమం తప్పకుండా పొదుపు చేయడం ద్వారా భవిష్యత్ భద్రత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ బీమా, పెన్షన్ పథకాల ప్రయోజనాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో మహేష్, శివయ్య, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి టీడీపీ నాయకులు నిజాం గారు ఆర్థిక సహకారం, అన్నదానం




**ఆమడగూరు ఫిబ్రవరి 25 సీమ వార్త :** శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు : పరిధిలోని గాజులపల్లి సమీపంలో శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు తెదేప సీనియర్ నాయకులు, కొత్త చేరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాంవలి జన్మదినన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఆశ్రమ నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఈ ఏడాది కూడా హుండీ ద్వారా 14037 రూపాయలను ఆశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి అందజేశారు, ఆశ్రమంలోని వృద్ధులకు దివ్యాంగులకు రుచికరమైన నాణ్యమైన భోజనాలను, పండ్లులను కుటుంబ సభ్యులతో కలిసి ఏర్పాటు చేశారు, ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి మా ఆశ్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు, సలహాలు సూచనలు చేస్తూ మా ఆశ్రమ అభివృద్ధికి కీలకపాత్ర పోషిస్తూ, యువతరానికి స్ఫూర్తి గా, ఆదర్శంగా నిలుస్తున్న నిజాం అన్నగారికి ఆశ్రమం తరఫున వృద్ధుల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను వారికి వారి కుటుంబానికి ఆయువారోగ్య అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, రాష్ట్ర నాయకులు రామాంజులునాయుడు, బాబా ఖాన్ నారాయణస్వామి తిరుపాల్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ సంత్ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా సమన్వయకర్త



**మడకశిర ఫిబ్రవరి 25 సీమ వార్త:** పట్టణంలో లోని షిరిడి సాయిబాబా ఆవరణంలో బుధవారం జరిగిన బంజర్ల కుల గురువు సేవాలాల్ జయంతి ఉత్సవంలో పాల్గొన్న మడకశిర వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి , తాలూకా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ, తాలూకా పబ్లిక్ వింగ్ అధ్యక్షులు సికింద్దార్, హరేముద్రం వైయస్సార్సీపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఖ

## ఉత్సవాల్లో పాల్గొన్న మాజీమంత్రి, మాజీ ఎమ్మెల్యే



**మడకశిర ఫిబ్రవరి 25 సీమ వార్త** :నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం జబ్బులబండ పంచాయతీ కొల్లాపూరమ్మ దేవి జాతర మహోత్సవం లో పాల్గొన్న మాజీ మంత్రి హెచ్చి నర్సగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్ రెడ్డి,నియోజకవర్గం సమన్వయ కర్త ఈరలక్కప్ప. గుడిబండ మండలం జమ్మల బండ పంచాయతీ కొల్లాపురమ్మ దేవి జాతర మహోత్సవానికి పాండు రంగ, ఈరన్న ,ఆహ్వానం మేరకు మాజీమంత్రి హెచ్ బి నర్సెగౌడ్, మాజీ ఎమ్మెల్యే వై టి ప్రభాకర్ రెడ్డి , మడకశిర నియోజకవర్గం సమన్వయ కర్త ఈరలక్కప్ప పాల్గొన్నారు. కొల్లాపురమ్మ దేవి అమ్మవారికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా అధ్యక్షులు రంగే గౌడ్, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, జిల్లా కార్యదర్శి మడకశిర మండలం అబ్జర్వర్ జిబి శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంగనాథ్.మడకశిర నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు శేషాద్రి. క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ. వీవర్స్ రింగ్ అధ్యక్షులు మంజునాథ. వారితోపాటు సీనియర్ నాయకులు హరే సముద్రం లక్ష్మీనారాయణ నాగరాజు,బొజ సింగెపల్లి ఎంపీటీసీ పాతలింగప్ప మాజీ డీలర్ నాగరాజు. కుమార్ తిపేస్వామి. కర్ణింగప్ప నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ రికార్డుల ప్రక్షాళన కోసమే రీ సర్వే.

-- కాలువల ఆక్రమనలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

-- పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్



**గోరంట్ల ఫిబ్రవరి 25 సీమ వార్త.:** ప్రభుత్వం భూ రికార్డులను ప్రక్షాళన చేయడంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వే భాగంగా రెవెన్యూ సర్వే సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి చేయాలని పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా బుధవారం గోరంట్ల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి సిబ్బందితో సమీక్షించారు, ఏ గ్రామ పంచాయతీలు నిర్వహిస్తున్నారు ఇప్పటివరకు ఎంతమంది రైతుల ఎల్పీ నెంబర్లు సిద్ధం చేశారు, పట్టాదార్ పాస్ పుస్తకాలు ఎంతమందికి పంపిణీ చేశారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు, అలాగే తాసిల్దార్ కార్యాలయంలోని రికార్డులను మరియు కంప్యూటర్ రికార్డులను పరిశీలించారు, అలాగే మండల పరిషత్ కార్యాలయం సిబ్బందిని పిలిపించి సచివాలయ ఉద్యోగులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని శాఖల వారీగా పథకాల వారీగా సమీక్షించారు, అలాగే ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ అధికారులతో చిత్రావతి మరియు చెరువు కాలువల ఆక్రమణలపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు అందాయని దానిపై ఇంతవరకు పరిశీలన కార్యక్రమాలు చేపట్టి చర్ల చేపట్టారని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు, కార్యక్రమంలో మండల సర్వేయరు తాతయ్య, రెవెన్యూ మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన.



**బుక్కపట్నం ఫిబ్రవరి 25 సీమ వార్త:** .క్షయ వ్యాధి వారోత్సవాలు సందర్భంగా క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని బుక్కపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జానకంపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్న సాయంత్రం పూట జ్వరం వస్తున్న బరువు తగ్గిపోతున్న ఆకలి లేకపోవడం వలన టీబిటెస్ట్ చేసుకోవాలని ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు 60 సంవత్సరాలు పైబడిన వారు పాత క్షయ వ్యాధి రోగులు వారి ఇంటిలోని వారు ధూమపానం ఆల్కహాల్ సేవించువారు, మొదలగు వారందరూ టి బి పరీక్ష చేయించుకోవాలన్నారు. గల్ల పరీక్ష వ్యాధి నిర్ధారణ అయితే మందులు ఉచితంగా ఇస్తారు. అంతేకాకుండా పౌష్టికాహారం కొరకు ప్రతినెల రోగి యొక్క బ్యాంకు ఖాతాకు ₹1000 జమ చేస్తారు. ఇలా 6000 రూపాయలు మంజూరు, మరిన్ని వివరాలు కోసం జిల్లా టీబి యూనిట్ సంప్రదించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా టీబి సూపర్వైజర్ అబిద్ భాషా టీబీవీహెచ్ రాజేశ్వరి ఆశలు మాధవి రాధాలు అవగాహన కల్పించారు.

## సోంపాల్యం నాగభూషణం కి సాయం అందించిన ...ఎం ఎల్ ఏ కందికుంట



**తనకల్లు, ఫిబ్రవరి 25 సీమవార్త :** తనకల్లు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదంలో గాయపడి బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోంపాలెం నాగభూషణం గారి వారి కుమారుడు సోంపాల్యం అఖిల్ కు కదిరి శాసనసభ్యులు వారి కార్యాలయానికి పిలిపించుకొని వారి వైద్య ఖర్చుల నిమిత్తం అఖిల్ కు 3 లక్షల ఆర్థిక సాయం అందజేసిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యే కు సోమపాళ్యం నాగభూషణ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలియజేసారు.

# పార్టీలో సభ్యత్వం లేకుండా నామినేటెడ్ , ప్రభుత్వ పదవులు లభించవు.

..... పురం పార్లమెంటు సమన్వయకర్త షేక్ రియాజ్.

.... పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షులు వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్.



**పుట్టపర్తి ఫిబ్రవరి 25 సీమ వార్త :** జనసేన పార్టీలో సభ్యత్వం లేకుండా ఎలాంటి నామినేటెడ్, ప్రభుత్వ పదవులు, లభించని హిందూపురం పార్లమెంట్ జనసేన సమన్వయకర్త షేక్ రియాజ్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా జనసేన పార్టీ ఉద్యమి. జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం సన్నాహ సభ బుధవారం పుట్టపర్తి చిత్రావతి రోడ్లోనీ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా నియమించబడ్డ ఒంగోలు షేక్ రియాజ్, ఆహుడా చైర్మన్ టిసి వరున్ ,రాష్ట్ర నాయకుడు మధుసూదన్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్, జనసేన స్టేట్ డైరెక్టర్ మణి ప్రియ కదిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ చౌదరి, బ్లూమూన్ శివశంకర్ , హిందూపురం ఉమేష్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, రాప్తాడు పవన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమన్వయకర్త షేక్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో సమన్వయకర్తలను నియమించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని దానిని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించే విధంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 26వ తేదీ నుండి ప్రారంభించనుందని పార్టీపై ఎక్కువ మక్కువ చూపుతున్న వారిని పార్టీలో చేర్చుకొని సభ్యత్వాన్ని అందజేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం మా నాయకుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని అతని కలలు సాకారం చేసేందుకు మనమంతా ఉద్యమించాలన్నారు. నియోజకవర్గ మండల నాయకుల సమన్వయంతో గడపగడపకు వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గతంలో కంటే రెట్టింపు స్థాయిలో ఉత్సాహంగా చేయాలని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థలలో పాల్గొనాలంటే పార్టీ సభ్యత్వం ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని పవన్ కళ్యాణ్ గారు లీడర్ షిప్ టు మెంబర్షిప్ చేయాలని అంటారని, కావున జనసైనికులు వీర మహిళలు నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఆహుడా చైర్మన్ టి సి వరుణ్ మాట్లాడుతూ నేటి నుండి ఈ పండుకు వాతావరణం లో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని ,దీనికి జన సైనికులంతా కృషి చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర నాయకులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే రెట్టింపు స్థాయిలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాలను శ్రీ సత్యసాయి జిల్లా నుండి చేసి చూపించాలని జనసైనికులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మహోత్సమైన కార్యక్రమంలో ప్రతి జన సైనికుడు వీర మహిళ ఈ 14 రోజులు పాటు కష్టపడి జనసేన సభ్యత్వాన్ని రెట్టింపు స్థాయిలో తీసుకువెళ్తే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, దీనివలన పార్టీకి ఎంతో మేలు జరుగుతుందని, భవిష్యత్తులో నిర్వహించే ఎన్నికలలో గెలుపు సునాయసమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు అల్లాడి జయరాం ,మేకల ఈశ్వర్, మహేష్ ,గోరంట్ల సంతోష్ , జనసేన నాయకులు కొత్తచెరువు గూడా సోము, పూల గోవర్ధన్, వెంకటేష్, సురేష్ ,కమ్మల నరేష్, వీర మహిళ కదిరి జయశ్రీ , తోపాటు పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్నికాయట్ లో రాణించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

- త్రో బాల్ షటిల్ బ్యాట్మింటన్ క్రికెట్ పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాల సింధూర రెడ్డి.



**పుట్టపర్తి ఫిబ్రవరి 25 సీమ వార్త:** ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 క్రీడా పోటీల్లో అద్భుత విజయాలు సాధిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర క్రికెట్, త్రోబాల్, టెన్నికాయిట్ ,షటిల్ ఆడిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వం శాప్ ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన 2026 శాసన సభ్యుల క్రీడా పోటీల్లో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఎంతో ఉత్సాహంగా , ఉల్లాసంగా క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి పలు క్రీడల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర విజయం వైపు దూసుకెళ్తున్నారు.

బుధవారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు జిల్లాకు చెందిన పరిటాల సునీత ,శ్రావణి ,సత్య కుమార్ యాదవ్, తదితరులు పలు క్రీడల్లో ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు. పల్లా శ్రీనివాస్– సత్యకుమార్ యాదవ్ టీం మధ్య క్రికెట్ పోటీ జరగ్గా ఈ మ్యాచ్ ప్రత్యేక అతిథులుగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అయితే ఎమ్మెల్యేలు పరిటాల సునీత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు బ్యాట్ పట్టి ఒక బాల్ ఆడి ఇలా ఆడాలని మిగతా జట్టు సభ్యులకు సూచించారు.

త్రో బాల్ పోటీలు పరిటాల సునీత వర్సెస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి టీమ్ తలపడ్డాయి. ఈ పోటీల్లో పరిటాల సునీత టీం విన్నర్ గా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి టీం రన్నర్ గా నిలిచారు.

టెన్నికాయిట్ సింగిల్ పోటీలో ఎమ్మెల్యేలు సింధూర రెడ్డి మరియు ఎమ్మెల్యే పరిటాల సునీత మధ్య జరిగాయి.ఈ పోటీలో పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి గెలుపొందారు. టేన్నికాయిట్ డబుల్స్ లో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,విజయశ్రీ మరియు జగదీశ్వరి ,పద్మశ్రీ మధ్య జరిగిన టెన్నిస్ కాట్లో పల్లె సింధూర రెడ్డి,విజయశ్రీ రన్నర్ గా నిలిచారు. షటిల్ లో.. పల్లె సింధూర రెడ్డి వర్సెస్ కావలి గ్రీష్మ మధ్య షటిల్ పోటీ ఆసక్తికరంగా సాగింది. ఈ పోటీలో కావలి గ్రీష్మ విన్నర్ గా పల్లె సింధూర రెడ్డి రన్నర్ గా నిలిచారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో పల్లె సింధూర రెడ్డి వర్సెస్ కర్రి పద్మశ్రీ మధ్య ఎంతో ఉత్కంఠ పోరు సాగింది. ఇందులో కర్రీ పద్మశ్రీ విన్నర్ గా పల్లె సింధూర రెడ్డి నిలిచారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,మానసిక ఒత్తిడిని తగ్గించడం కోసం క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీ అందరూ ఒకచోట ఇలా క్రీడా పోటీల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడలు స్నేహపూర్వకమైన వాతావరణం నెలకొల్పడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

# సత్యసాయి జిల్లాను అభివృద్ధి బాటలో నడిపిద్దాం

- జిల్లాలో హార్టికల్చర్, పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనుకూలం.

- ఐటి రాజధాని బెంగళూరు కు అత్యంత సమీపంలో సత్యసాయి జిల్లా ఉండడంతో వాణిజ్య కేంద్రంగా మారడం ఖాయం

- సత్యసాయి జిల్లా అభివృద్ధిపై జిల్లా మంత్రులు ,ఇంచార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్,ఎస్పీలతోపాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు.



**పుట్టపర్తి ఫిబ్రవరి 25 సీమ వార్త.:** సత్యసాయి జిల్లా అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆ జిల్లా ఇన్చార్జి మంత్రి తోపాటు జిల్లాకు చెందిన మంత్రులు, జిల్లా కలెక్టర్ ఎస్పీ ఎమ్మెల్యేలు ఎంపీ తో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసంలో మంగళవారం రాత్రి జరిగిన సత్యసాయి జిల్లా అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం మంత్రులకు ఎమ్మెల్యేలకు జిల్లా కలెక్టర్ ,ఎస్పీ లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. సత్యసాయి జిల్లా పండ్ల తోటల అభివృద్ధికి పరిశ్రమలతో పాటు ఐటీ రంగా అభివృద్ధికి ఎంతో అనుకూలమైన ప్రాంతం అన్నారు. అంతేకాకుండా కర్ణాటక ఐటీ రాజధాని బెంగళూరుకు అత్యంత సమీపంలో సత్యసాయి జిల్లా ఉండడంవల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం వాణిజ్య కేంద్రంగా తయారవుతుందని తెలిపారు. సత్యసాయి జిల్లాలో ని పెనుగొండ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయికి చెందిన కియా లాంటి కార్ల పరిశ్రమ రాకతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మరెన్నో అనుబంధ పరిశ్రమలు ,ఇతర ఉత్పత్తి రంగ సంస్థలు ఈ ప్రాంతానికి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. మడకశిర లో డిఫెన్స్ అకాడమీ,పుట్టపర్తి ప్రాంతంలో రిలయన్స్ సోలార్ పరిశ్రమతో పాటు మరికొన్ని పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చాయన్నారు. ,పెనుగొండ లో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కియా కార్ల పరిశ్రమతో పాటు పర్యాటక రంగంగా పెనుగొండలో తీర్చిదిద్దుతామన్నారు. మరి ముఖ్యంగా హిందూపురాన్నీ ప్ర పారిశ్రామిక రంగంగా లేపాక్షి ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. కదిరి ప్రాంతంలో ఎన్ పి కుంట ప్రాంతంలో ఎన్టీపిసి భారీ సోలార్ ప్రాజెక్టు తోపాటు మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు , రాప్తాడు నియోజకవర్గంలో సోలార్ ప్రాజెక్టుతో పాటు మరిన్ని పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా ఉన్నామని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో చేనేత పరిశ్రమలతో పాటు ఇతర పరిశ్రమలు ఏర్పాటుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యచరణ పై ముఖ్యమంత్రి జిల్లా అధికారులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీతో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా మంత్రులు సవితమ్మ, సత్య కుమార్ యాదవ్, ఎంపీ పార్ధసారథి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఎస్పి సతీష్ కుమార్ ఎమ్మెల్యేలు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి , కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## యజ్ఞంలో జనసేన సభ్యత్వం..!!

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు.రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్న అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు, వివిధ కార్పొరేషన్ ల డైరెక్టర్లు, మండలాల అధ్యక్షులు, సభ్యత్వ నమోదు వాలంటీర్లు, వీరమహిళలు, జనసైనికుల్ల పనిచేయాలని తెలిపారు. సింగనమల నియోజకవర్గం వెంకటాపురం వైసిపి మాజీ సర్పంచ్ తో పాటు 50 మంది వైసీపీ నాయకులు జనసేనలోకి చేరారు. ఈ సందర్భంగా కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించిన ఆంధ్రప్రదేశ్ హస్తకళ నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్బిజనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి.సి.వరుణ్బి ఒంగోల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, జిల్లా, నగర కమిటీ సభ్యులు, పిఓసి సభ్యులు, మండలాల అధ్యక్షులు, నాయకులు, వీరమహిళలు, జనసైనికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేడు కేటీఆర్ రాక..

# ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాధాన్యం సంతరించుకున్న కేటీఆర్ పర్యటన

ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ

**మంచిర్యాల :** ఆదిలాబాద్ జైలులో ఉన్న బాల్క సుమన్‌ను పరామర్శించేందుకు మంగళవారం కేటీఆర్ రానున్నారు. బాల్కసుమన్‌ను లక్ష్యంగా చేసుకొని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న వార్తల నేపథ్యంలో కేటీఆర్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకున్నది. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో సంఖ్యాబలం లేకున్నా పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ చేయని దౌర్జన్యాలు లేవు. పోలీసులు, అధికారుల అండదండలతో ఈ నెల 16వ తేదీ, 17వ తేదీల్లో క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నిక జరుగకుండా వాయిదా వేయించిన విషయం విదితమే. పక్కా పథకం ప్రకారం తొలిరోజు వాయిదా వేయించడం, రెండో రోజు బీఆర్ఎస్ నాయకులను అనుమతించకుండా, కాంగ్రెస్ నాయకులను అనుమతించడంపై ఆగ్రహించిన బీఆర్ఎస్ శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అక్కడే ఉన్న కాంగ్రెస్ లీడర్లు రాళ్ల దాడి చేయడంతో బీఆర్ఎస్ నాయకులు ప్రతిఘటించారు. ఈ క్రమంలో కేవలం బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. పైగా బాల్కసుమన్ సహా నాయకులు మూల రాజిరెడ్డి, అనిల్, రవికాంత్, తదితరులపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి జైలుకు పంపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటన సంచలనం సృష్టించిన నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్



తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా సర్కార్ వెనక్కి తగ్గడం లేదు. జైలులోనూ బాల్కసుమన్‌పై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేటీఆర్‌తో పాటు పలువురు మాజీ మంత్రులు బాల్కసుమన్‌ను పరామర్శించనున్నారు. అనంతరం స్థానికంగా నిర్వహించే విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడనున్నారు.

**కస్టడీ, బెయిల్ ఫిటిషన్‌పై విచారణ వాయిదా..**

బాల్కసుమన్‌ను విచారించేందుకు నాలుగు రోజులు పోలీస్ కస్టడీకి ఇవ్వాలంటూ మంచిర్యాల జిల్లా కోర్టులో ఫిటిషన్ వేసిన విషయం విదితమే. కాగా, సోమవారం విచారణకు వచ్చిన ఈ ఫిటిషన్‌లో అసలు పోలీసులు పెట్టిన కేసుకు, కస్టడీకి ఇవ్వాలంటూ కోరిన అంశాలకు పొంతనే లేదంటూ బాల్కసుమన్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. దీంతో కస్టడీ ఫిటిషన్‌పై విచారణ మంగళవారానికి వాయిదా పడింది. కస్టడీ ఫిటిషన్‌కు ముందు బాల్కసుమన్ బెయిల్ పిటిషన్ విచారణకు రాగా, కౌంటర్ ఫిటిషన్ వేసేందుకు పోలీసులు సమయం కోరడంతో బెయిల్ ఫిటిషన్ సైతం నేటికి వాయిదా పడిందని న్యాయవాదులు తెలిపారు.

ఈ సందర్భంగా బాల్కసుమన్ న్యాయవాధులు మీడియాతో మాట్లాడారు. 'పోలీసులు ఫర్థర్ ఇన్వెస్టిగేషన్ కోసం కోరుతున్న అంశాలేవీ కేసు పెట్టినప్పుడు లేవు. వీరిదగ్గర ఏమైనా మారణాయుధాలు ఉన్నాయా... వీరి వెంట సమాజ వ్యతిరేక శక్తులు ఉన్నాయా.. ఇతర ప్రాంతాలు(హైదరాబాద్, వరంగల్) వారు ఉన్నారా.. వీళ్లను మానిటర్ చేసింది, వనరులు సమకూరుస్తున్నది ఎవరన్నది తెలుసుకోడానికి నాలుగు రోజులు పోలీస్ కస్టడీ కోరారు. పెట్టిన కేసుకు.. వేసిన కస్టడీ పిటిషన్‌కు సంబంధం లేదని బలమైన వాదనలు వినిపించాం. వందల సీసీ కెమెరాలు, వందల మీడియా కెమెరాలు ఉన్నాయి. మరణాయుధాలు ఎక్కడా కనిపించలేదు. బీఆర్ఎస్-కాంగ్రెస్ ఇరు వర్గాల మధ్య జరిగితే.. కేవలం ఒక పక్షం మీదే కేసు పెట్టడంపై సందేహాలు వ్యక్తం చేశాం. ప్రజాస్వామ్యాంగా ఎన్ని

# కన్నీటి కష్టాలు తప్పవా?

**కరీంనగర్ కార్పొరేషన్:** వేసవి ప్రారంభంలోనే నగరంలో తాగునీటికి తిప్పలు మొదలయ్యాయి. సిటీలో ప్రతి రోజు తాగునీటి సరఫరా జరగాల్సి ఉండగా, ఇప్పటికే చాలా ప్రాంతాల్లో రోజు విడిచి రోజు సరఫరా జరుగుతోంది. తాగునీటి సరఫరాకు ఏకై క వనరైన ఎల్ఎండీలో క్రమేపీ నీటిమట్టం తగ్గుతుండడంతో, బుధవారం నుంచి నగరమంతా రోజు విడిచి రోజుకు నీటి సరఫరా మారనుంది. తాగునీటి ముప్పు ముంచుకువస్తుండడంతో, ఈ వేసవి గట్టెక్కడంపై బల్దియా అధికారులు కుస్తీపడుతున్నారు.

మిడ్‌మానేరు నుంచి 13 టీఎంసీలు వస్తేనే

తగ్గుతున్న ఎల్ఎండీ నీటిమట్టం నగరంలో తాగునీటి సరఫరాకు ప్రమాదఘంటికలను మోగిస్తోంది. ఫిబ్రవరిలోనే ఏడు టీఎంసీలకు పడిపోతే, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి మరింత అధ్వానంగా మారే అవకాశముంది. మిడ్‌మానేరులో సరిపడా నీటి లభ్యత ఉన్నందున, ఎల్ఎండీకి ఇన్‌ఫ్లోను పెంచాల్సి ఉంది. మిడ్‌మానేరు నుంచి 13 టీఎంసీల నీళ్లు ఎల్ఎండీకి విడుదల చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఔట్‌ఫ్లోకు, ఇన్‌ఫ్లోకు 2500 క్యూసెక్కుల తేడా ఉండడంతో, ఈ తేడాను పూడ్చేందుకు అదనంగా 2,500 క్యూసెక్కులు మిడ్‌మానేరు నుంచి ఎల్ఎండీకి విడుదల చేయాల్సి ఉంది. అప్పుడు ఇన్‌ఫ్లో,



ఔట్‌ఫ్లో 4,500 క్యూసెక్కులుగా ఉండడంతో, ఇప్పుడున్న ప్రకారం 7 టీఎంసీల నీటి నిలువ తగ్గకుండా ఉంటుంది.

ముందస్తు ప్రణాళిక సిద్ధం

వేసవిలో తాగునీటి సమస్యను ఎదుర్కొనేందుకు రూ.49 లక్షలతో నగరపాలకసంస్థ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసింది. వీటితో అవసరమైన చోట మరమ్మతులు చేయడం, విలీన ప్రాంతాల్లో బావులను అద్దెకు తీసుకొని,పైప్‌లైన్‌ల ద్వారా నీటిని సరఫరా చేయనున్నారు.

7 టీఎంసీలకు నీటిమట్టం

నగరంలో తాగునీటి సరఫరాకు ఏకై న వనరైన ఎల్ఎండీ నీటిమట్టం క్రమేపీ తగ్గుతుండడం ఆందోళనకరంగా మారింది. సాధారణంగా ఎల్ఎండీలో 10 టీఎంసీల నీళ్లు నిలువ ఉంటే, నగరవ్యాప్తంగా ఆటంకం లేకుండా తాగునీటి సరఫరా జరుగుతుంది. వేసవి మొదట్లో అంటే ఫిబ్రవరి నెలలోనే నీటి మట్టం 7.7 టీఎంసీలకు పడిపోయింది. పైగా ఎల్ఎండీ ఔట్‌ఫ్లో 4,500 క్యూసెక్కులు ఉండగా, ఇన్‌ఫ్లో కేవలం 2,000 క్యూసెక్కులు ఉంది. దీంతో నీటిమట్టం వేగంగా తగ్గుతోంది. ఎల్ఎండీ నీటిమట్టం 5 టీఎంసీలకు తగ్గితే, బూస్టర్లతో కూడా నీటిసరఫరాకు ఇబ్బంది ఏర్పడుతుంది. అప్పుడు అసాధారణంగా డ్యాం లోపలి నుంచి లిఫ్ట్ చేయాల్సి ఉంటుంది.

నగరంలో తాగునీటి సరఫరా వివరాలు

వాటర్ ట్యాంక్‌లు 17(1000కేఎల్)

నిర్మాణంలో ఉన్న ట్యాంకులు: 07 (అమృత్ పథకంలో భాగంగా)

13 విలీన గ్రామాల్లో ట్యాంక్‌లు: 63 (1000 కేఎల్ సామర్థ్యం లోపు)

# మొబైల్ ఫోన్ల రికవరిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న సిరిసిల్ల జిల్లా పోలీస్ యంత్రాంగం





**6 లక్షల విలువ గల 63 మొబైల్ ఫోన్లు రికవరీ...**

**మొబైల్ యజమానులకు అందజేత**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**రాజన్న సిరిసిల్ల :** జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన , చోరీకి గురైన సుమారు 6లక్షల రూ.విలువ గల 63 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బుధవారం రోజు సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైలో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే అఇఎఖీ పోర్టల్ ( ష్ట్రబిబిజూబ://లిలిలి.ఇవతితీ.ఐనీల.తిని ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.× సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారుపోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.116.65 కోట్లతో... పెనుకొండలో అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

కోట్లతో చేపట్టబోయే 12 అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. రూ.4.63 కోట్లతో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు ఫేజ్-××లో ఛాలకూరు ఎంఐ ట్యాంక్, కాస్కేడింగ్ ట్యాంకులకు ఆఫ్‌టేక్, తిరువెంకటనాథ చెరువు, కోగిరా ట్యాంకులకు ఫీడర్ ఛానెల్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణాలతో 2,450 ఎకరాల ఆయకట్టుకు నీరివ్వడంతో పాటు 50వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుందన్నారు. ఈ పనులకు సంబంధించి డీపీఆర్ సైతం ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. రూ.14.93 కోట్లతో పెన్నా నది పై నారానాగేపల్లి గ్రామం వద్ద సబ్-సర్ఫేస్ డ్యామ్, రూ.14.54 కోట్లతో పెన్నా నది పై పెద్ద మంతూరు గ్రామం వద్ద సబ్-సర్ఫేస్ డ్యామ్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రూ.70 లక్షలతో గొరంట్ల మండలంలో గ్రామీణ కోటాలో కొత్త అన్నా కాంటీన్ మంజూరు చేయాలని ఆ వినతపత్రంలో మంత్రి సవిత కోరారు. రూ.2.50 కోట్లతో రొద్దం జూనియర్ కళాశాలలో టైప్-×ఎ హాస్టల్ మంజూరు చేయాలన్నారు. 71 గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మించి, వంద శాతం మేర కుళాయి కనెక్షన్లు అందివ్వడానికి రూ.21.35 కోట్లు వ్యయమవుతుందన్నారు. ఈ పనులకు కూడా అనుమతివ్వాలని సీఎం చంద్రబాబును మంత్రి సవిత కోరారు. కియా పరిశ్రమ విస్తరణతో పెనుకొండ నగర పంచాయతీలో జనాభా విస్తరిస్తోందని, పంచాయతీలో పారిశుధ్యం మెరుగుదలకు కొత్తగా సీసీ డ్రైన్లు నిర్మించాల్సి ఉందన్నారు. ఇందుకోసం రూ.10 కోట్లు వ్యయం కానుందన్నారు. నియోజక వర్గంలో లో వోల్టేజ్, ఓవర్‌లోడ్ సమస్యల పరిష్కారానికి రూ.18 కోట్లతో నాలుగు కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. రైతులకు మేలు కలిగేలా సాగు కోసం త్వరిగతగిన 383 కొత్త డీటీఆర్ లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలతో నియోజక వర్గంలో అంతర్గత సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి రూ. 20 కోట్లు అవసరమన్నారు. రూ.10 కోట్లతో నియోజక వర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదులు, ప్రహరీ గోడలు, కిచన్ షెడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. పెనుకొండలోని సీహెచ్సీ ఆసుపత్రిని వంద పడకల ఏరియా హాస్పిటల్ గే అప్ గ్రేడ్ చేయాల్సి ఉందన్నారు. ఇలా నియోజక వర్గంలో చేపట్టబోయే 12 అభివృద్ధి పనులకు రూ.116.65 కోట్ల నిధులు అవసరమని, ఇందుకు పాలనా అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని మంత్రి సవిత కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి, కందికుంట ప్రసాద్, ఎమ్మెస్ రాజు, ఎంపీ బీకే పార్థసారథి, అధికారులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగులకు.... అసెంబ్లీలో "సింధూర" తిలకం..!!

-మొదటిపేజీ తరువాయి

రూ.10 వేలు లోపు వేతనం తీసుకుంటున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వ రైతు పథకాలు ఏవి వర్తించడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అలాకాకుండా 20వేల లోపు వేతనం తీసుకుంటున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలలో ప్రత్యేక రాయితీ పొందే వెసులుబాటు ప్రభుత్వం కల్పించాలని కోరారు. అదేవిధంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి 50,000 కాంట్రాక్ట్ ఉద్యోగులకు కాను కేవలం 3300 మందికి మాత్రమే కుదించిందన్నారు. చివరకు వారిని కూడా క్రమబద్ధీకరణ చేయకుండా వైసిపి ప్రభుత్వం వారికి తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో నైనా అర్హులైన కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ క్రమపద్ధీకరణ చేసే అవకాశం ఏమైనా ఉందా అని ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం ద్వారా ప్రవేట్ ఏజెన్సీలకు చెల్లిస్తున్న ప్రభుత్వ వేతనాలు కూడా ఈ ఉద్యోగులకు సక్రమంగా చెల్లించడం లేదని వీటిపై ప్రభుత్వం దృష్టి సాధించి వారికి న్యాయబద్ధమైన వేతనాలు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రత్యేకంగా కోరారు.

## కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చున్న కేటీఆర్

**మహబూబ్‌నగర్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడిలో మరణించిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు. మల్లన్న జాతరలో కాంగ్రెస్ నాయకులు కుల వివక్ష చూపుతూ చాకలి చంద్రకళ కుటుంబంపై అమానుషంగా దాడికి దిగడంతో ,రెండు నెలల పాప తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులే దాడికి గురైన బాధిత కుటుంబంపైనే కేసు నమోదు చేయడంతో వారంతా భయపడి గ్రామం వదిలి నాగర్‌కర్నూల్‌లో తలదాచుకుంటున్నారు. ఈ ఘటనలో బాధితులకు న్యాయం జరగకపోగా వేధింపులు ఎక్కువయ్యాయి. కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడి పసిపాపను కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్ధన్ రెడ్డి, అలా వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవు వేసి నివాళి అర్పించారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ :** ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 ఃఔూ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో (హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీపీ తెలిపారు.

1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.
2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.
3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీపీ ఆదేశించారు.

ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని సీపీ హెచ్చరించారు.